# తెలుగు కవిత్వం - ప్రపంచీకరణ ప్రభావం

- డా. జి. అరుణకుమారి

15వ శతాబ్దంలో లాటిన్ భాషలో globus అనే పదం నుండి globe అనే పదం రూపొందింది. కొన్ని వందల సంవత్సరాల వరకు ఈ పదాన్ని భూగోళం అనే అర్థంతోనే వ్యవహరించారు. 17వ శతాబ్దంలో globe అనే పదం విశేషణంగా రూపొంది 19వ శతాబ్దంలో గ్రహాల కొలమానం (planetary scale) అనే అర్థంతో వ్యవహరింపబడింది. globalize అనే క్రియా పదంతో బాటు 1940లో globalism అనే పదం కూడ వ్యవహరింపబడింది. 1959లో globalization అనే పదం రూపొంది 1961లో వెబ్‌స్టర్ నిఘంటువును చేరింది. ఈ పద రూపసామ్యం కలిగిన భాషలు స్పానిష్‌లో గ్లోబలైజేషన్, రష్యన్‌లో గ్లోబలిసస్యా, రూపసామ్యం లేనివి ఫ్రెంచ్‌లో మోన్డియాలిసాస్యో, జర్మన్‌లో గోరోబరూకా, అరబిక్‌లో లిల్, ఆలమ్.

తెలుగులో 1990 తర్వాత వచ్చిన కొన్ని నిఘంటువుల్లో గ్లోబల్ అనే పదానికి అంతర్జాతీయత, గోళాకార, భౌగోళిక, ప్రపంచవ్యాప్తం అనే అర్థాలున్నాయి. గ్లోబలైజేషన్ అనే పదానికి భౌగోళీకరణ, భౌమీకరణ, విశ్వీకరణ, విశ్వవ్యాప్తీకరణ, ప్రపంచీకరణ అనే అర్థాలున్నాయి. ప్రపంచీకరణ అనే పదం వ్యవహారంలో స్థిరపడింది.

**ప్రపంచీకరణ నిర్వచనాలు :**

1. ఏ విషయమైనా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ప్రభావాన్ని నెరపితే దానిని ప్రపంచీకరణ అని అన్నారు. ప్రపంచంలో ఒక మూల నుంచి ఇంకో మూలకి సరుకులు వనరులు ఎటువంటి ఆంక్షలు లేకుండా తరలించటం. ఈ తరలింపు అంతర్జాతీయ వర్తకరూపంలో అనేక దేశాల్లో విస్తరించినపుడే బహుళజాతి సంస్థల రూపంలో జరుగుతుంది.
2. ఆంక్షలు లేని వెసులుబాటు, విశ్వ స్వేచ్ఛా వ్యాపారం ఎల్లలు దాటి వ్యాపించటాన్ని ప్రపంచీకరణ అని అన్నారు.
3. సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో ప్రపంచవ్యాప్తంగా ఏకరూపకతను సాధించటాన్ని ప్రపంచీకరణ అని అన్నారు.
4. ప్రపంచ సంబంధాల విస్తృతిని, సామాజిక జీవన వ్యవస్థని, ప్రపంచ చైతన్యాభివృద్ధిని తెలియజేస్తుంది.
5. ఉత్పత్తిదారుల గమనశీలతను, శ్రామికుల గమనశీలతను సూచించేది.
6. ఆర్థిక రంగంలో ప్రవేశించి రాజకీయ రంగు పులుముకొని జన జీవనంలో చొచ్చుకుపోయి సాంస్కృతిక మార్పులకు దారితీసేది ప్రపంచీకరణ.
7. ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయటమే ప్రపంచీకరణ.
8. పెట్టుబడిదారీ అభివృద్ధి యొక్క వస్తు గత నియమమే గ్లోబలైజేషన్. అభివృద్ధి చెందుతున్న దేశాలను తిరిగి ఆర్థిక వలసలుగా మార్చుకోవడానికి సామ్రాజ్యవాద దేశాలు రూపొందించుకున్న బ్లూప్రింట్ పేరే గ్లోబలైజేషన్.
9. థామస్ ఫ్రీడ్‌మన్ 'లెక్సస్ ఆఫ్ ది ఆలివ్ ట్రీ' అనే గ్రంథంలో ప్రపంచీకరణ అనేది మైక్రోచిప్ ఆధారిత సాంకేతిక ఆర్థిక వ్యవస్థ అని అన్నారు.
10. చారిత్రక భౌతికవాదం గ్లోబలైజేషన్‌ను పెట్టుబడిదారీ విధానం అభివృద్ధికి సంబంధించిన అంశంగానే చూస్తుంది.
11. గతంలో రాజకీయ సామ్రాజ్యవాదంగా ఉండేది. ఇప్పుడు దాని స్థానాన్ని సాంస్కృతిక సామ్రాజ్యవాదం ఆక్రమించింది.
12. మాట కొత్తదే చరిత్ర పాతది స్వభావంలో వచ్చిన మార్పులు సంక్లిష్ట ప్రభావాలు పరిణామాలు చోటు చేసుకున్నాయి. మానవ నాగరికత అంతా ప్రపంచీకరణమే. అమెరికనైజేషనే ప్రపంచీకరణ.
13. ఇదొక సామాజిక ప్రక్రియ అని రాజకీయ ప్రతిచర్య అని చారిత్రాత్మక పరిణామమని కొందరన్నారు. ప్రపంచీకరణ

అన్ని రంగాలను స్పృశించింది. ఏ కోణంలో నుండి చూసినా ప్రపంచీకరణ అనువర్తిత దృక్పథాలు కనిపిస్తాయి. ప్రపంచీకరణ అనేది సామాజిక వేత్తలకు సామాజిక ప్రక్రియగా, ఆర్థిక వేత్తలకు ఆర్థిక ప్రక్రియగా, రాజనీతిజ్ఞులకు రాజకీయ ప్రతిచర్యగా, చరిత్రకారులకు చారిత్రక పరిణామంగా ఇలా పలురంగాల వారికి భిన్న రూపాలలో ప్రదర్శితమవుతుంది.

14. వర్ధమాన దేశాల వ్యూహమని, వాణిజ్యం చేయడం ద్వారా దేశ సంపదను దోచుకోవటమే ప్రపంచీకరణ.
15. ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ, సామ్రాజ్యవాద వ్యక్తీకరణే ప్రపంచీకరణ.
16. ప్రపంచీకరణ అనేది అసమానతల ఏకీకరణ అని అవినీతి సరళీకరణ అని పలువురి అభిప్రాయం.
17. ప్రపంచీకరణ అంటే బాహ్య అభివ్యక్తి.
18. ప్రపంచీకరణ అనేది ఒక సహజ ప్రక్రియ.
19. ప్రపంచీకరణ ఒక అసహజ ప్రక్రియ.

పైన పేర్కొన్న అనుకూల ప్రతికూల నిర్వచనాలనన్నింటిని గమనించినట్లయితే ప్రపంచీకరణకు ఆధారం ఆర్థిక రంగం అనే విషయం విశదమవుతుంది. ప్రస్తుతం దీనివలన మంచి చెడుల ఫలితాలను అనుభవించేది ప్రజలందరూ. కాబట్టి 'ధనం మూలమిదం జగత్' అన్నారు. ధనం మూలమిదం ప్రపంచక అని అర్థం. ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక సాంకేతిక రంగాల గమనశీలతే పంచక ప్రపంచం. ప్రపంచం అనే పదానికి వ్యాపించుట, విస్తరణ, వైవిధ్యం, మోసం చేయటం, తలకిందులు అనే అర్థాలున్నాయి.

ప్రపంచీకరణ అనేది ఆర్థిక సామాజిక ప్రక్రియ అని రాజకీయ ప్రతిచర్య చారిత్రక పరిణామని అన్నారు. చరిత్రకారులు దీనిని చారిత్రక పరిణామ మని అనటానికి గల కారణాలు.

ప్రపంచీకరణ ప్రక్రియ వర్తమానానికి చెందినది కాదు. యాభై వేల సంవత్సరాల క్రితం మానవులు ఆఫ్రికా నుంచి బయలుదేరి ప్రపంచమంతటికీ వలసలు వెళ్ళటంతో ఆరంభమయ్యిందని చరిత్రకారులు విశ్వసిస్తున్నారు. వలసలతో ప్రపంచీకరణ ఆరంభమై వివిధ దశలలో కొనసాగిందని చరిత్రకారులు విశ్వసిస్తున్నారు. ఆఫ్రికన్లు ఆహారాన్ని అన్వేషిస్తూ మానవ సమూహాలుగా స్థిరపడి వ్యవసాయం వ్యాపారాలు ప్రారంభించి రాజ్యాలు నెలకొల్పి వాటి విస్తరణకు పూనుకొని క్రమంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి పరచుకున్నారు. క్రమంగా పారిశ్రామిక యుగం బహుళజాతి సంస్థలు, కంప్యూటర్, సమాచార మాధ్యమాలు విప్లవాలు ఆవిష్కృతమయ్యాయి. ఇవన్నీ మానవ వికాసానికి ప్రపంచీకరణకు దోహదమయ్యాయి. ఇది సహజ ప్రక్రియగా ఏర్పడ్డదే కాని బలవంతంగా రుద్దినవి కావు. సహజ ప్రక్రియలో అసహజమైన అణచివేతలు దౌర్జన్యాలు దోపిడీలు జరిగాయి. అసహజత్వం వలన పెరిగిన అసమానతలు, అవి సృష్టిస్తున్న సమస్యలు, ధనిక రాజ్యాలు వర్ధమాన దేశాలపై రుద్ద జూస్తున్న అసమాన ఒప్పందాలు దీనికి కారణాలు.

1492లో కొలంబస్ అమెరికాను కనుగొనడం, 1497లో వాస్కోడిగామా ఇండియాకు రావడం కూడా ప్రపంచీకరణ విధానాలుగానే భావిస్తున్నారు. ప్రపంచీకరణ పునాదులు ప్రాచీనకాలంలోనే ఉన్నాయన్న వాదం కూడా వుంది. గ్లోబల్ థింకింగ్ అనే తాత్త్విక దృక్పథం అన్ని మతాలలోను కనిపిస్తుంది.

**తాత్త్వికుల దృక్పథం :**

ప్రపంచ దేశాలు ఒక సామాన్య లక్ష్యాన్ని ఆశించి ఏకీకృతం కావటమే ప్రపంచీకరణ. భౌగోళిక సాంస్కృతిక అంశాల ఆధారంగా దేశాల హద్దులు గుర్తింపబడ్డాయి. నేడు పరిస్థితుల ప్రభావం వలన బాహ్యాభి వ్యక్తి రూపంగా తారతమ్యాలు ఏర్పడ్డాయి.

ఏ దేశమూ ఇతర దేశాల సంబంధం లేకుండా జీవించలేదు. సంపన్న దేశాలకు ప్రపంచీకరణ ముఖ్యమయ్యింది. ప్రపంచ ఆర్థిక సంబంధాల వలన పరస్పరం ఆధాపడవలసిన పరిస్థితి తప్పనిసరి అయ్యింది.

నోబెల్ బహుమతి గ్రహీతలు అయిన Elic wiesel (Peace) 1986 USA, Laurance R. Klein ఆర్థికశాస్త్రం 1980 USA, Christain B. Anfinsen, రసాయనకశాస్త్రం 1972 USA, John C. Polanyi Peace and disarmanent Chemistry 1986 Canada, John Vane Psychology of medicine 1982 Great Britan, Willy Brandt, Peace (1971) Germany Maurice H.F. Wilkins Psychology of medicine 1962 UK, Rosalyn S. Yalow Psychology of medicine Wassily Zevntief, Economics (1980) USA, Rabindranath Tagore 1913 India. Gitanjali, VIswa Manav concept, Amarthya Sen, మొదలైన వారి రచనల ఆధారంగా గ్రహించవలసిన అంశాలు :

ఆహారం, వైద్య సదుపాయం అందరికీ అందుబాటులో వుండాలి. అది లేకపోవటానికి కారణం అధిక జనాభా. ఆర్థిక వనరులు లేకపోయినట్లయితే సమస్తమూ వ్యర్థమవుతుంది. ఆఫ్రికా ఖండంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి తక్కువకాగా వర్ధమాన దేశాల్లో ఆహారధాన్యాల ఉత్పత్తి అధికంగా ఉండి వ్యర్థమవుతుంది. పాశ్చాత్య దేశాలు ఆహారధాన్యాల సరఫరా కన్నా అణ్వస్త్రాల సరఫరాకు ఆసక్తి చూపిసున్నాయి. 'ఫైటింగ్ ఫర్ ఫుడ్' కన్నా 'ఫైటింగ్ ఫర్ వార్' అనే దృక్పథం పెంపొందింది. సంపన్న జీవనం (రిచ్‌నెస్ ఆఫ్ లైఫ్) కూడ వ్యర్థమనిపిస్తుంది. swords into ploughs వ్యవసాయానికి బదులు కత్తులు దింపటం వ్యవసాయార్థమయ్యింది. పేదరికం, అధిక జనాభా వలన అసహజ బానిసత్వం (psuedo slavery) ఏర్పడుతుంది. స్వధర్మ పాలనని (one's own law of land) అనుసరించినట్లయితే అంతర్జాతీయ ఐక్యత దానంతటదే వస్తుందన్నారు. విద్య, ఉచిత వైద్య, మందుల సదుపాయాలు, ఆహార ధాన్యాల సరఫరా సమస్యలను తీరుస్తుందన్నారు. మన చరిత్రను చూసినట్లయితే గ్రామాలు పోయి పట్నాలుగా, రాజ్యాలుగా, దేశాలుగా, ప్రపంచంగా ఏర్పడుతుంది. ఎల్లలులేని ప్రపంచంగా ఏకీకృతం కావాలన్నేదే ఆకాంక్ష.

**ప్రపంచీకరణ - ఆర్థిక ప్రక్రియ, సామాజిక ప్రక్రియ :**

19వ శతాబ్దంలో గ్రేట్ బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని ప్రోత్సహించి, వలసలను స్థాపించి పారిశ్రామిక విప్లవం రావటం వలన ప్రపంచీకరణ ఒక ఊపు అందుకుంది. 1940లో ఐక్యరాజ్య సమితి (UNO) సంరక్షణలో అంతర్జాతీయ వాణిజ్య సంస్థ ITO (International Trade Organisation) ఏర్పడింది. అంతర్జాతీయ వాణిజ్యం ఉద్యోగ నియమాలు, వ్యాపార లావాదేవీలు దీని పరిధిలో ఉండేవి. అమెరికా వ్యాపార వర్గాల ఒత్తిడి వలన అమెరికా సెనేట్ 1947లో ITO ను రద్దు చేసి GATT (General Agreement of Tarif and Trade) అనే సంస్థ ఏర్పడడానికి దోహదం చేసింది. 1980లో అమెరికాలో ఆర్థిక మాంద్యం ఏర్పడినా తమకు అనుకూలమైన ఒప్పందాలను ప్రతిపాదించి వాటిని నెరవేర్చుకున్నాయి. 1995లో గాట్ స్థానంలో WTO (World Trade Organisation) ఏర్పడడంతో ఉదారవాద ప్రభుత్వ ఆంక్షలు లేని అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్యం) ఆర్థిక సంస్కరణలు అమలులోకి వచ్చి వివిధ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య విధానం తలెత్తింది. ఆనాడు బ్రిటన్ అవలంబించిన విధానాలు నేడు అమెరికా ప్రపంచీకరణ పేరుతో అనుసరిస్తున్న విధానాలు పరిణామాలు ఒక్కటే. ఇలా ప్రపంచీకరణ వివిధ రూపాలలో తలెత్తింది. 1990 భారత దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడడం వలన ప్రపంచీకరణను ఆహ్వానించింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రపంచ ఉత్పత్తులపై మార్కెట్లపై ప్రపంచీకరణ ఫలితంగా బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం పెరిగింది. బహుళజాతి కంపెనీలు మార్కెట్ వరకే కాక రాజకీయాలను కూడా ప్రభావితం చేసాయి. ఎగుమతికి పనికి వచ్చే పంటలు ఎక్కువై ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గింది. కాంట్రాక్టు సేద్యాల కారణంగా వినాశకర విధానలు ఎక్కువై సహజవనరులు పాడై సారంలేని భూములు మిగిలాయి. అధిక రసాయనాలు వాడకం అవసరమైన జెనిటికలీ మాడిఫైడ్ ఫుడ్స్ సాగును ప్రపంచీకరణ పేరుతో వర్ధమాన దేశాలకు ఇచ్చి సమస్యలను కొనితెస్తున్నారు. దీనివలన భూగర్భ జలాలలో నైట్రేటులు చేరి నిస్సారభూములు నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం ఏర్పడ్డాయి. రసాయనాల వలన వానపాములు నశించి దేశీయమైతే 50 పైసలకు విదేశీయమైతే 1 రూపాయికి కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది.

చేపల నీలి విప్లవాన్ని ఆక్వా కల్చర్, పసుపు పచ్చ విప్లవాన్ని పామాయిల్, శ్వేత విప్లవాన్ని సింథటిక్ మిల్క్ ప్యాకెట్లు దెబ్బతీసాయి. జీవ సంబంధాలు జీవసంబంధమైన వనరులపైన అభివృద్ధి చెందిన దేశాలు పేటెంట్ హక్కులను పొందుతున్నాయి. పేటెంట్ హక్కు పొందిన వారికి జీవసంబంధమైన ఉత్పత్తులను అమ్ముకునే హక్కు ఉంది. అల్లం, పసుపు, చింతపండు, వంకాయ, జామ, దానిమ్మ, అశ్వగంధ, తులసి, వేప మొదలైన వాటిపై పేటెంట్ హక్కులను పొందారు. వర్ధమాన దేశాలు ముడి సరుకును మన దేశం నుండి కొని మనకే విక్రయించే స్థితి ఈస్ట్ ఇండియా కంపెనీని తలపిస్తుంది.

**ప్రాజెక్టులు :** ప్రాజెక్టులు నగరాలకు దగ్గర గల పారిశ్రామిక ప్రాంతాలకు నీటి సరఫరా ఉద్దేశింపబడినవి. ప్రాజెక్టులోని భాగాన్ని ప్రవేటు కంపెనీలకు అప్పగించారు. ఒక డామ్‌ను నిర్మించేందుకు నీటి హక్కులు ఇవ్వబడ్డాయి. ఒప్పందాలు కుదిరిన మీదట ప్రభుత్వ సంస్థకు ప్రాజెక్టును నిర్వహించటానికి తగినంత డబ్బు లేకపోవటం వలన రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ భారీ ఎత్తున డబ్బు చెల్లించింది. ఆ కంపెనీ స్థానికునికి చెందుతుంది. అతడు గ్రామస్తులను నదిని వాడుకోకుండా అడ్డుకుంటాన్నాడు. నదిలో చేపలు పట్టేవారు, కూరగాయాలు పండించేవారు, అవసరాలు తీర్చుకునేవారు నదిపై ఆధారపడినవారు ఇబ్బందుల పాలయ్యారు. ఇలా నీటి ప్రైవేటీకరణలు ఏర్పడ్డాయి. కేరళలో 2000 మార్చిలో ప్లాచిమడలో కోకో కోలా సంస్థ 15 లక్షల లీటర్ల నీటిని పొందింది. 65 బోర్‌వెల్స్ నుండి నీటిని పొంది 150 అడుగుల నీటి మట్టం 500 అడుగులకి చేరింది. నీటిమట్టం తగ్గింది. పన్ను సంవత్సరానికి 5000 రూపాయలు మాత్రమే చెల్లించింది. నీటి సరఫరాను పర్యావరణమైన సేవగా అభివర్ణిస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు షరతులకు అనుగుణంగా నీటి సరఫరా సంస్కరణలు కూడా విద్యుత్ రంగ దిశలోనే ముందుకు వెళుతున్నాయి. నీటి వనరుల నిర్మాణం, అభివృద్ధి, నిర్వహణ, కౌలు, బదిలీ వంటి కార్యక్రమాల్లో ప్రైవేటు రంగం భాగస్వామ్యాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఉదా : బొలివీయాలో నీటి ప్రైవేటీకరణ. వాన నీటిని పట్టకోవడం కూడా చట్ట వ్యతిరేకంగా పరిగణింపబడుతుంది. నీటి ప్రైవేటీకరణ ప్రయోగం విఫలమయ్యింది.

**బ్యాంకింగ్ :** భారత ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని సరళీకరించడం మొదలుపెట్టింది. ప్రైవేటు బ్యాంకులు వచ్చాయి. బ్యాంకింగ్ సరళీకరణ ఆర్థిక అభివృద్ధికి ఆస్తుల సృష్టికీ ఉపాధి కల్పనకు ఉపయోగపడకపోగా సంక్షోభానికి దారితీసింది. రిటైల్ వ్యాపారంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వలన స్థానిక ఉత్పత్తిదారులకు గానీ, వినియోగదారులకు గానీ ఎటువంటి మేలు జరగదు. దేశీయ మార్కెట్‌లోకి బహుళజాతి కంపెనీలు చొచ్చుకు వస్తాయి.

విదేశాలనుండి చౌక వస్తువులు దిగుమతి కావడం, స్థానిక మార్కెట్లో తక్కువ ధరలకు కొనడం వలన స్థానిక ఉత్పత్తి దారుల ఆదాయాన్ని తగ్గించి వారిని నిర్వాసితుల్ని చేసింది. ఉదా : నైకీ కంపెనీ 5 డాలర్లకు ఉత్పత్తి చేసే బూట్లు 50 నుండి 100 డాలర్లకు అమ్ముతుంది. ఇండోనేషియాలో నైకీ బూట్లు తయారు చేయడానికి పనిచేసే మొత్తం కార్మికులకు చెల్లించిన దానికన్నా నైకీ ఉత్పత్తులకు వ్యాపార ప్రకటన ఇచ్చిన మైకేల్ జోర్డాన్‌కు ఎక్కువ పైకం చెల్లిస్తుంది.

**వ్యవసాయం :** దిగుమతులపై సుంకాలను సరళీకరించటం వలన ఉత్పత్తి ధర కన్నా తక్కువ ధరలకే వర్ధమాన దేశాల మార్కెట్ దెబ్బతిన్నది. సుంకం తక్కువ కావడం వలన దిగుమతులు పెరిగి సన్నకారు, చిన్నకారు రైతుల అల్పమైన ఆదాయాలు తగ్గిపోయాయి. క్వింటాల్ కొబ్బరికి 5,553 రూపాయలు 1996-97 నుండి 2000 సెప్టెంబర్ నాటికి క్వింటాల్ 2500 రూపాయలకు పడిపోయింది.

**పత్తి :** పత్తి ఉత్పత్తి ధర కన్నా 47% తక్కువకు ఎగుమతి చేయటం వలన రైతులు నష్టపోయారు. మన ప్రభుత్వం అమెరికన్ పత్తిని అమెరికన్ జొన్నను పండించాలని ఒత్తిడి చేస్తుంది.

## గాట్స్ ప్రభుత్వ సేవలు :

గాట్స్ ప్రకారం ప్రభుత్వ సేవలు వ్యాపారమైనవి. విద్యుత్, నీరు, విద్య, ఆరోగ్యం, పశువైద్యం, తపాలా, టెలి

కమ్యూనికేషన్స్, ఐ.టి., ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, రేడియో, ముద్రణ, రిటైల్ వ్యాపారం, పారశుద్ధ్యం, అంతర్గత జలమార్గాలు, రోడ్లు, విమాన మార్గాలు మొదలైన సేవలు మామూలు ధరలకు ప్రభుత్వం అందిస్తుంది. ఈ సేవలు గాట్స్ పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వ స్థానంలోకి బహుళజాతి సంస్థలను ఈ సేవారంగాలను తీసుకువచ్చే బాధ్యతను ప్రపంచ వాణిజ్య సంస్థ వహిస్తుంది.

**ప్రపంచీకరణ-సరళీకరణ-నిరుద్యోగం :**

వాణిజ్య సరళీకరణ సంస్కరణల కాలంలో ఉపాధి కల్పన కంటే ఉపాధి విధ్వంసమే ఎక్కువ జరిగింది. ప్రపంచీకరణ అంటే అత్యధిక నిరుద్యోగం. ఉపాధి కల్పన స్థానిక పెట్టుబడి వలన మాత్రమే జరుగుతుంది.

**భారత పేటెంట్ల వ్యవస్థ :**

జీవసంబంధాలు జీవసంబంధమైన వనరులపైన పేటెంట్లు ట్రిప్స్‌తో వస్తాయి. ఈ ట్రిప్స్ వలన పేటెంటు పొందిన వారికి ఆ జీవసంబంధమైన ఉత్పత్తులను లేదా ఆయా జీవ వ్యవస్థల నుండి చేసిన ఉత్పత్తులను తాము మాత్రమే అమ్ముకొనే హక్కు ఉంది. అమెరికా జపాన్ యూరప్‌లకు మనదేశంలో ఉచితంగా లభించే కొన్ని వనరులపైన పేటెంట్ హక్కు ఉంది. ఉదా అల్లం, పసుపు, చింతపండు, వంకాయ, దానిమ్మ, జామ, అశ్వగంధ మొదలైనవి.

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగాలకు వాడేవి ఎఆర్‌వి మందులు ఒక సంవత్సరం అమెరికాకు సరఫరా కావడానికి 13,000 అమెరికన్ డాలర్లు ఖర్చవుతుంది. అదే మందును భారతీయ మందుల తయారీదారులు కేవలం 140 అమెరికన్ డాలర్లకే అందించారు. దీనితో ఇతర బహుళజాతి మందుల తయారీ కంపెనీలు తమ ధరలను తగ్గించవలసి వచ్చింది.

ప్రపంచీకరణ ఫలితంగా తలెత్తుతున్న పరిణామాలు సామాజికంగా ఆర్థికంగా అణగారిన దళితులు బడుగువర్గాల వారికి శాపంగా మారిందని వివిధ రంగాలకు చెందిన పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేసారు. దేశంలో స్వేచ్ఛా మార్కెట్ విధానం వలన పేదవారు మరింత పేదవారుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పాశ్చాత్య దేశాల వ్యాపార ధోరణులు అడ్డుకోకపోతే స్వదేశీ ఉత్పత్తులు కుప్పకూలి ఆర్థిక స్తోమత లేని దళిత జీవనోపాధులు పూర్తిగా దెబ్బతింటాయి. పేదలపై పడగ విప్పుతున్న ప్రపంచీకరణను అడ్డుకోవడానికి స్వాతంత్ర్య పోరాటం వంటి మరో దీర్ఘకాల ఉద్యమం తప్పదని వారు స్పష్టం చేసారు. ప్రపంచీకరణను, స్వేచ్ఛా మార్కెట్ విధానాన్ని అడ్డుకొని స్వదేశీ ఉత్పత్తుల ఆవశ్యకతను పెంచడానికి ప్రజాఉద్యమం అవసరమనే అభిప్రాయం ఉంది.

ప్రపంచీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించమని సదస్సులో వక్తలు పిలుపునిస్తున్నారు. దళిత సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు చేయాలి. (15 ఏప్రిల్ 2005 ఆంధ్రప్రభ.)

సహజ వనరులు దూరమవుతున్నాయి. ప్రపంచీకరణను వ్యతిరేకంగా పోరాడే నిమిత్తం గ్లోబల్ వీక్ ఆఫ్ యాక్షన్ పేరిట పీడిత దళిత స్త్రీలను సమావేశ పరచి సంఘటిత పరచదలచారు. ప్రకృతి వనరులు వ్యాపారాత్మకం అవుతున్న కారణంగా సహజ సిద్ధంగా లభించే వస్తువులు (చింత చిగురునుండి చేపల వరకు) దళితులకు అందుబాటులో లేవు. పేదవర్గాలు ఐక్యమై పోరాడితే తప్ప ప్రపంచీకరణను ఆపడం సాధ్యంకాదని స్వాతంత్ర పోరాటంలో మరో దీర్ఘకాల ఉద్యమం తప్పదని పలువురు సూచించారు.

ఇదేమి సంధ్య/ఇనుప ముక్కుల్తో రక్కి/నెత్తుటి బుగ్గగా మార్చిన నిశ్శబ్ద బీభత్సం. పెయిన్ బ్రెయిన్‌కు పర్యాయమైన నా శరీరం నన్ను దాటి పోతున్నది. ఇనుప పాళీలతో ఒప్పందాలను కుదుర్చుకొని ప్రపంచాన్ని బీభత్సంగా మార్చిన

వైనమే ప్రపంచీకరణకు ఆరంభమని
ఒక అసహజ యూనిఫార్మిటీ
ఒక అసంబద్ధ అసమగ్రమబద్ధీకరణ
జీవతం/వెయ్యి ఆకులుగా పగిలిపోయి
ఆర్తనాదాలను చిమ్ముతున్నది.
వాణిజ్యం సూదులు ఎంత మెత్తగా దిగినా
లోనికి వెళ్ళేది విషమే.
హ్యూమన్ రోబోలు లేస్తున్నాయి.
రేపటి నుంచి వాటికే మన సెల్యూట్లు 'గోబల్ స్వామ్యం' (అక్షరాల్లో దగ్ధమై), పుట 38, 39.

డా. ఎన్. గోపి లో భావిస్తున్నారు. మరోకవితలో కవి ప్రపంచీకరణ అనేది అసహజం, అసంబద్ధం, అసమగ్రమబద్ధీకరణ. వాణిజ్యం స్వేచ్ఛా వ్యాపారం పేరిట జరిగినా దాని వెనుక ప్రమాదం పొంచి ఉంటుంది. మానవ శరీరం, మెదడు కొత్త లాబ్‌లో యంత్ర మానవులుగా తయారవుతున్నారు. కంప్యూటరీకరణ యాంత్రిక జీవనానికి మూలమయ్యింది.

కాల ప్రవాహంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొలదీ ఒకవైపు వెనుకబాటు తనంతోపాటు త్వరితగమనం కూడా ఏర్పడుతుంది. ఈ సంధియుగంలో సరితూగలేక సతమతమయ్యే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ పరిస్థితులకు మార్పనే సంధియుగమే కారణంగా కనిపిస్తుంది. వేగవంతమైన జీవితంలో సమయంలేక పోవటం వలన అసహజ జీవనానికి గురవుతున్నారు. ఎంత గొప్ప మేధావులను, పండితులను ఈ పరిజ్ఞానం తయారుచేసినా తడిలేని గుండెలు ఎదురవుతున్నాయి. సమాజంలో ఎదురయ్యే ప్రతీ మార్పుకు ప్రపంచీకరణకే ముడిపెడుతున్నారు.

కంప్యూటర్ల అరణ్యాలలో తప్పిపోతున్న
కన్నీళ్ళను వెతకండి.
క్యాలెండర్లను తిని బలిసిన కాలానికి
గమనమే తప్ప గమ్యం లేదు.
మనుషుల మధ్య ప్రవహించే
ఎడారుల గురించే బాధ. క్రోటన్స్, కాలాన్ని నిద్ర పోనివ్వను, పుట 33.

కంప్యూటర్ ఆరణ్యాలలో తప్పిపోయిన మానవ జీవనాలను గురించి వ్యధ చెందుతూ మనుష్యుల మధ్య ప్రవహించేది ప్రేమ వాత్సల్యాలు కావని శుష్కించిన ఎడారి క్రోటను జీవనాలని వర్ణించారు. క్రోటను పిచ్చి పువ్వైనా పూయదు. క్రోటన్లకు పువ్వులుండవు. ఫలితం లేని గమనం వ్యర్థం. అవిధంగానే గ్లోబలీకరణ కూడా వ్యర్థం అని గోపి అంటున్నారు.

మా చెరువు నీళ్లు
ఏ శూన్యాల్లోకి ఇంకి పొయ్యాయో !
ఎముకలు తేలిన ఛాతిలా కొట్టుకుంటుంది.
ఇప్పుడు దీనిని తవ్వితే
బతుకమ్మలు దొరుకుతాయా ! మరోసారి మా వూరు. కవితా వార్షిక 2004 పుట 116.

ఊరు తన ఉనికిని స్వభావాన్ని కోల్పోయిందని వాతావరణం మునుపటిలా లేదని ఎముకలు తేలిన చెరువులు ప్రత్యక్షమవుతున్నాయని పల్లె కళలను కోల్పోయిందని ఈనాడు బతుకమ్మలు లేవని తల్లి లేని పల్లెను గుర్తుచేసారు.

జీవితం ఒక ఉద్యమం. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్నాడో ముసలాయన. కాదు కాదు రోడ్లూ స్టేడియంలూ డిస్కో థెక్కులన్నది ప్రపంచ బ్యాంకు. విలువలన్నీ ప్రశ్నార్థకా లయ్యాయి. ప్రాధాన్యాలన్నీ తారుమారయ్యాయి. ప్రాజెక్టుల కన్నా ఫ్లై ఓవర్లు, ఫాక్టరీల కన్నా ప్రైవేటీకరణ ముఖ్యమయ్యింది అని ఎస్వీ సత్యనారాయణ 'ఇవాళటి గాలి' అనే కవితలో మారిన దేశ పరిస్థితిని వర్ణించారు.

ఈ కాలం కొత్త అర్థాలతో నిండిన నిఘంటువు. దీని భారాన్ని వదిలించుకుందాం/రేపటి కోసం సంకల్పం చెప్పుకుందాం అని అంటూ అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాస్వామ్యం, జన జీవనం స్రవంతి, ప్రగతి, రాజకీయం, ప్రజాభిప్రాయం, మేధావి, మొనగాడు, విజేత వంటి పదాలకు నేడు అర్థాలు మారాయని నవ్యార్థాలను వివరించారు. సంకల్పం అనేది ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. హైటెక్ యుగంలో మానవ సంబంధాలు లుప్తమై విలువలు మారిపోతున్న సమయంలో కొత్త పారిభాషిక పదకోశాలను రూపొందించమంటున్నారు ఎస్వీ, కాల నిఘంటువు, జీవితం ఒక ఉద్యమం, పుట 12.

కోటి రూపాయల ఖర్చుతో కొన్న
విజన్ కాగితం
విండోస్‌లోంచి చూస్తే
రెండు వేల ఇరవై కనిపిస్తుందా ? – కొత్త అర్థాలు – పుట : 77.

సంస్కరణలంటే నోట్లో మట్టి కొట్టడమా ? జన్మభూమి అంటే పేగుబంధం కాదా? పల్లెల కడుపులు కొట్టి నగరాలు బలవడమా? ఇప్పుడు మార్కెట్ ఒక్కటే పరమ సత్యం–మనీ సంపాదనే పరమ లక్ష్యం. – కొత్త అర్థాలు, పుట : 77,

విద్య, వైద్యం, ఉద్యోగం ఒకటేమిటి
ప్రజా సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రైవేటీకరింపబడ్డాక
విద్యుత్ తీగలపై సామాన్యుడి సంపదంతా ఉరితీయబడ్డాక
మంచినీటిని నమ్ముకున్న చేపల్ని మొసళ్ళు వేటాడ్డం మొదలెట్టాక

ఇది నేటి ముఖచిత్రం, జనకవనం, పుట 165

అమెరికా వంటి సంపన్న దేశాల దోపిడీకి గురై మూడుకోతుల బొమ్మగా ముడుచుకుపోయిన విధానం, ప్రపంచ బ్యాంకుదే పెత్తనమంతా, అప్రజాస్వామిక శక్తులదే పాలనంతా అని వివరిస్తున్నాయి. ప్రపంచీకరణ జనజీవన స్రవంతిగానే నిర్వచింపబడింది.

మొన్న విముక్తి పోరాటాలే ప్రజల గుండె జండాలు / స్వేచ్ఛా నినాదాలే పత్రికల శీర్షికలు
త్యాగాలు ఎత్తిన పిడికిళ్ళ కొడవళ్ళు / చెమట చుక్కలు నడుస్తున్న చరిత్రలు
ప్రజల జీవితాలు పదిలపరుచుకోదగిన పవిత్ర ఇతిహాసాలు.

నిన్న గుత్త కుబేరుల బీరువాలు ప్రజల గుండెలు
విశృంఖల విహారాలు పత్రికల పతాక శీర్షికలు
పిడికిళ్ళ నుండి విడిపోయి విరిగిపోయిన కొడవళ్ళు
చరిత్ర గతి తప్పిన పుస్తకం.
ఇతిహాసాలన్నీ నిరుడు కురిసిన హిమ సమూహాలే !

నేడు ప్రతి విధ్వంసమూ ఒక విప్లవమే / పరాయీకరణమే ప్రగతికి గీటు రాయి
బానిసత్వమే అభ్యుదయం / సంక్షోభాలన్నీ సంస్కరణలే
పాలకవర్గాల ప్రతి వికృత కదలికా / ఒక మహాద్భుతం.

ఇప్పుడు ఏదీ తప్పు కాదు

వచించడం.... వంచింపబడడమే / నేటి జనజీవన స్రవంతి /

మరోసారి దగాపడడమే ఇవాల్టి ఫలశ్రుతి. గుమ్మం దాటిన శతాబ్దం పుట 415.

కమ్యూనిజం పోయి కేపిటలిజమ్ పోయి విధ్వంసం నిలిచింది అని అంటారు. ప్రపంచీకరణ ఒక స్ట్రీమ్‌లా ఒక స్రవంతిలా గడచిపోతుంది. చెడు ఫలితాలను అందిస్తుంది. వ్యవసాయం, వైద్యం, నీరు, ఫ్లై ఓవర్లు, పరాయీకరణ ప్రగతిగా భావిస్తున్న రోజులివి.

ఒక వల్చరేదో మన కల్చర్‌ని పీక్కు తింటుందని కంగారు పడనవసరం లేదు.

మా గ్రామాలు కూడా గ్లామరస్‌గా తయారవుతున్నాయి.

మంచిగంధం పసుపు కొమ్ములా చూద్దామన్నా లేవు

కోకో కోలాలలో కోక్కో కాలు నేర్చుకుంటున్నారు.

కొత్త తల్లుల తరాలూ లేవు.

గ్లోబల్ పొల్యూషన్‌కి న్యూయార్క్ అయితేనేం నెల్లూరయితేనేం.

ఇప్పుడు మన పిల్లలు కంప్యూటర్ కంసులవుతున్నారు.

డాలర్లనీ రూపాయల్నీ వేరు చేసి తడిలేని వలస హంసలవుతున్నారు.

ఇవాళ అమ్మ నాన్నల చిరునామాలు అనాథ ఆశ్రమాలు. ఆటాజని కాంచె అమెరికా యాత్రా కవితలు

పాశ్చాత్య ప్రభావం వలన ప్రపంచీకరణ వలన మన సంస్కృతి అడుగంటుతుందని గ్రామాల స్వరూపం మారిందని పేటెంట్ హక్కుల పేరుతో సహజవనరులను గ్రామాలు కోల్పోయాయని శీతలపానీయాలు మోజులో పడ్డారని, మాతృత్వం కొరవడుతుందని వాతావరణ కాలుష్యం ఏర్పడిందని పాశ్చాత్య దేశాల స్వరూపాన్నే మనదేశమూ సంతరించుకొన్నదని డాలర్ల మోజులో పడి యువత తడిలేని వలస హంసలవుతున్నారని మానవ సంబంధాలు అడుగంటాయని నేటి సామాజిక స్థితిని ప్రతిఫలింపజేసారు ఎండ్లూరి సుధాకర్.

అందాల వ్యాపారం కోసం

అంద విహీనమవుతున్న వ్యవస్థకి బానిసగా

ఈ సామాజిక స్పృహే నన్నెక్కువగా దగా చెస్తోంది.

కొండెపూడి నిర్మల, మల్టీ నేషనల్ ముద్దు, ఊపిరాడ్డం లేదు. పుట 67.

అపార్టుమెంట్లు, పల్లె గుండెల్లో ఏకునాదం మోగించిన కాలిగజ్జెల గ్లోబల్ యుగంలో ఊపిరాడం లేదని పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్న నగర నిర్మాణాలకు, పల్లెలు పట్టణాల స్వరూపాన్ని వహించటానికి గ్లోబలీకరణ అనే బానిసత్వమే కారణమని వ్యాపారం పేరుతో కళావిహీనమైన వ్యవస్థకి భారతదేశం బానిసయ్యిందని సామాజిక స్పృహ వున్నా ఏమి చేయలేని స్థితిలో వున్నామని పేర్కొన్నారు.

గుభాళిస్తాయి / వాసన లేని యిటుక పూలూ /

పట్టణాలలో / భవంతులే పూలచెట్లు. నారాయణ స్వామి, కల్లోల మేఘం, ఇక్కడ పూలచెట్టు.

సమీకృత పోరాటం తప్పదని అప్రజాస్వామిక దమననీతి గలవారిని రేపటి ఉషస్సు నిషేధిస్తుందని అంటారు. ఒక్కడి కన్నీరయితే ఫరవాలేదు. అందరి బ్రతుకులు దుఃఖపూరితమయ్యే స్థితి ఎదురవుతుంది.

కాలికి గజ్జె కట్టి ఆడటం / పెద్ద అనుభవమేమి కాదు / కాలికి రూపాయి బిళ్ళలు కట్టి ఆడటమే ఇప్పటి నాట్యం అంటారు నందిని సిధారెడ్డి. నిద్ర లేవాలి, మొగులైంది, పుట 8.

ప్రపంచీకరణపై కవితా ప్రతిధ్వనిగా వచ్చిన జనకవనంలో 'చరిత్ర' తిరగబడ్తుంది చరిత్ర సృష్టించగరండి. అని కవీంద్రబాబు పుట 112, 'ప్రైవేటీకరణం' భూతకాల క్రియగా మార్చి భూస్థాపితం చేయడానికి ప్రజాచైతన్యం పొంగక తప్పదు. వల్లభాపురం జనార్ధన, పుట 120, కాలింగ్ బెల్లుల టెలిఫోన్ రింగుల 'కరణం' సిద్ధాంతం కింద నలిగిపోయే అసలైన గ్లోబల్ గృహ నిరుద్యోగిని అని బండారు విజయ, పుట 105 దేశమంటే మట్టి కాదు/దేశమంటే మనుషులూ కాదు దేశమంటే మార్కెట్ అని కటుకోజ్వల ఆనందాచారి, పుట 103, నేటి పరిస్థితులను, సమస్యలను, రావలిసిన మార్పులను పేర్కొన్నారు.

వ్యాపారం పేరుతో జరిగే అనర్ధాలను సూచిస్తూ అనేక కవులు కవితల్లో వస్తువైవిధ్యాన్ని సూచించారు. మినరల్ వాటర్లు, డాలర్లు, కంప్యూటర్లు, టి.వి.లు, హ్యూమన్ రోబోలు, ఫ్లై ఓవర్లు, నగరీకరణ, పరాయీకరణ, ప్రపంచీకరణ, పారిశ్రామికీకరణ, వలస, కరువు, అడవుల నరికి వేత, కళ తప్పిన కళలు లోపించిన మానవ సంబంధాలను గురించి స్పందించారు.

ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాలన్నీ చిన్న దేశాలను ఏదో ఒక రూపంలో తమ ప్రయోజనాలను నెరవేర్చుకునే విధంగా ఉపయోగించుకోవడం తప్పిస్తే అక్కడి ప్రజలను ఉద్ధరించటానికి చేసిన పని శూన్యమని మన చరిత్ర చెబుతుంది. రాజకీమ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించిన కవి వరవరరావు కాగితప్పులి కళ్ళలో భయం కవితలో అమెరికా ఆగడాలను చెప్పే సందర్భంలో మన అస్తిత్వాన్ని, భవిష్యత్తుని పోగొట్టుకుంటున్నామని హెచ్చరించారు.

మనల్ని మనం పోగొట్టుకుంటున్న
వర్తమానం నుంచి
మనది కాని భవిష్యత్తును కోరుకుంటున్నాము. వరవరరావు, కాగితప్పులి కళ్ళలో భయం

ప్రపంచీకరణ వలన పల్లెల్లో జనపద కళలు కనుమరుగయ్యాయనే విషయాన్ని పలువురు కవులు ప్రస్తావించారు. ఒకరికి కలిగిన ఆలోచనను పలువురు అనుసరించే రీతి అధికంగా కనిపిస్తుంది. ప్రజలలో కళలు పట్ల అభిరుచి, అసక్తి సన్నగిల్లింది. సహజమైన రీతిలో కాక అంతటా కృత్రిమ రూపాలు ధరిస్తున్న ప్రకృతి రీతిని వివరించారు. కళలు అంతరిస్తున్నాయనే వ్యధను కొందరు వ్యక్తం చేయగా కులవృత్తులు పోయాయన్న హర్షాన్ని వ్యక్తం చేసినవారు వున్నారు. ప్రపంచీకరణ వలన కొంత లాభం చేకూరిందనే ఆలోచన లేకపోలేదు.

కోలాటాల పాట వెన్నెల కుప్పల ఆట
మిడ్ నైట్ మసాలాల్లో మునిగిపోతున్నారు.
కళలకు ఉనికి లేదని దానికి కారణం గ్లోబల్ సంస్కృతి అని నిఖిలేశ్వర్ అంటున్నారు.
భాగోతాలు చిరుత లాటలు దసరా వేషాలు
మందెచ్చులు చిందు వేషాల్లేని
ప్యాషన్ టి.వీలు స్టార్ టివీల్తోనే మనకిక. యాకూబ్, గ్లోబల్ ఖడ్గం. పుట 84.

చిర్రా, చిటికెన పుల్ల తీసుకొని ఉదయిస్తున్న సూర్యునిపై
దండోరా వేయాల్సిన మాదిగ డప్పు మాయమైన దృశ్యాన్ని.
చర్మం లేని తప్పెట దరువు హోరెత్తుతోంది. బ్రేకేద్దామా !
చేతి కుట్టే లేని చెప్పులేసుకొని
చెరువులై పోయిన చేలల్లో ఈదుకుంటూ టెక్సాస్‌కి చెక్కేద్దామా !
మద్దూరి నగేష్‌బాబు, మీరేవుట్లూ సంకలనం.

హైటెక్ పరిపాలన.

ఊరు కోసం నీరు కోసం (రచన సుదేరా)

నీలి సేద్యాలు, బుగ్గపులుసు తోటలు (పెంచే పారిశ్రామికులు)
ఊరుకు చక్కని రాయితీలు డాలరమ్మోరు గుడిమెట్ల యాద ముష్టి...
ఇటువంటి సాయం వ్యవసాయాని కక్కర్లేదు.
హరిత విప్లవ పోశల్తో పొలాల గొంతు చుట్టూ అందంగా పేనే పన్నుల వెంట్లక్కర్లేదు.
చూర్లకి వేలుడదీసిన కంకుల్ని జప్తు పిచ్చుకల్తో కొరికించే రుణ మేలాలక్కర్లేదు...
కంకులకి మాత్రం సంకెళ్ళు పట్టణానికి వీలులేదు
జన్మభూమి పొన్నాంబళ్ళని శ్రమదానంలో తృణధాన్యాల్నీ పరిహసిస్తూ
నా ఉరి నెలా ఉరితీయగలరు.. సూర్యుడ్నెలా ఉరితీయగలరు?
ఓ చిరుచీకటి విరామం తర్వాత
నీరు కోసం పైరుకోసం నా ఊరే ఉదయిస్తుంది మళ్ళీ
చెరలో వేయలేక జలతరంగిణి హోరై
అగ్రహం, అగ్రహించిన, జనప్రవాహపు జోరై
నీరుకోసం తిరగబడిన నా ఊరుకోసం.

గతాన్ని స్వగతంగా భావించి వర్తమానంలో ప్రకాశిస్తున్న రోజులివి.
గుండెల్లో గుప్పెడు మట్టి, పుట 320, డా. సురం శ్రీనివాసులు.

కుటీర పరిశ్రమలు...
విచ్ఛిన్నమైపోయిన వికేంద్రీకరణకు
అవి శిథిల సాక్ష్య శకలాలు. స్వభావం చెరగని చోట
గెబ్బార్ నాగేశ్వరరావు, పుట 323.

మా ఊరు కవిత. చిరునామా కోసం వంగర పరమేశ్వరరావు, పుట 279.

రాతిగూళ్ళ రాక్షస ప్రాకారాలు
ఫ్యాక్టరీ విషనాగులు విరజిమ్మే
కాలుష్య విష వలయాలు

ఎల్లోలోకం ఒక్క యిల్లై అని గురజాడ
నడిచే ప్రతి మనిషే దైవం అని కృష్ణ శాస్త్రి
మనుష్యుడే నా సంగీతం మానవుడే నా సందేశం శ్రీశ్రీ
మనిషిలోని మంచితనం ఎన్నటికీ పోని ధనం ఆరుద్ర

కవితా విటమిన్స్ ఇచ్చి
దీర్ఘ రోగాలను నివారణ చేసి
రుజువు చేసి జాగృతి చేసే కవి
రేపు ఉదయించడానికి రెడీగా వున్న కళారవి.

జన వచనం, అస్పష్ట మనోహరుడు, పుట 74.

ఆఫ్సర్-వలస-2000 గ్లోబలిటిస్, పుట 143

అన్నీ ముంగిట కొచ్చాయి
వాకిలి ముందే

... ప్రపంచం సంతలం
అన్నీ అమ్మకానికి సిద్ధం
ప్రపంచం మరీ ఇంత చిన్నదై పోతుందనుకోలేదు.

సంతలో భాష ఇంటి కొచ్చింది.

ప్రసార మాంధ్యమాల ప్రకటనలను దాని ప్రభావాన్ని తెలియజేస్తుంది. సాధారణ ప్రజానీకానికి విలువలు విశ్వాసాలు పెంచటానికి అభిప్రాయ ముద్రలు చేయటానికి మాస్ మీడియా వ్యవస్థ ప్రధానమైనది. ప్రపంచీకరణ ప్రభావం విస్తరించటానికి మీడియా సాధనమయ్యింది. లాభదాయక అంశాలను ప్రజలందరికి ప్రయోజనాంగా చిత్రిస్తుంది. అఫ్సర్ ఇవాళ కవితా సంపుటి, 'గోబల్ విలేజ్' అఫ్సర్ మట్టి నీరు పూలు... హక్కును కోల్పోయిన తీరు... (చి.కా. పుట 86)

నాకు శాంతి వద్దు
నాకు ఆయుధాలూ వద్దు
నాకు సోషలిజం వద్దు
నాకు స్వాతంత్ర్యం వద్దు
ఇజాల పద్మవ్యూహాన్ని గూర్చి నాకు చెప్పనే వద్దు
మనిషిని గురించి చెప్పండి.

దేవరాజు మహరాజు గాయపడ్డ ఉదయం.

వేలం వెర్రిగా వ్యాపించిన టి.వి. సంస్కృతి ప్రమాదాన్ని పదేళ్ళ క్రిందటే పసిగట్టారు.

జీవితంలో దొరికే కల టి.వి. తెర
నిన్న ఇవ్వాళ రేపు ఎపిసోడ్లు–ఎపిసోడ్లుగా
నీ బ్రతుకు ఇప్పుడొక రోజు వారీ సీరియల్
అర్థాంతరంగా ఎప్పుడాగిపోతుందో ఇప్పుడయితే తెలియదు
ఇప్పుడది స్టేడియం కం స్టూడియో–కం థియేటర్

కలర్ ఫుల్ బ్రౌన్ షుగర్ గాయపడిన ఉదయం కావ్య సంపుటి, పెమ్మరాజు గోపాలకృష్ణ కరచాలనమ్

కరుణామయుడైన సిద్ధార్థుడు జన్మించిన దేశంలో పరిస్థితులింకా మారలేదు. సిద్దార్థుడిని సైకిలు బారుమీద కూర్చో పెటిట ఈ వ్యవస్థలో అవస్థలు పడుతున్న నిర్భాగ్యుల్ని చూపించాడు. ఇస్మాయిల్ కప్పల నిశ్శబద్దం,

సినారె : దేవుళ్ళను ధిక్కరించే మనుషులుండటం
ఈ తరం సాధించిన విజయం.
పొగలో నుంచి ఉద్యమం నా హృదయం – సినారె

బన్న అయిలమ్మ : ప్రపంచమే ఆడుతున్న రోజులివి.
ఎవరి మెదడులో ప్రవేశించినా మణి మారాజు వాసనే
సరళీకృత రూపాయినే కాదు సబ్సిడీ రూపాయిని కూడా మార్చలేదు
ఇప్పుడు మనిషంటె
నిలువునా నడిచే రక్త మాంసాలు కాదు
పల్లానికి దొర్లుకుంటూ పోయే గుండ్రని రూపాయి నాణెం మాత్రమే.
తెలంగాణ కవిత్వం. పెన్నా శివరామకృష్ణ

ప్రపంచీకరణ నేపథ్యంలో త్వరితగతినమారిపోతున్న సమాజాన్ని దానికి పట్టి వైరస్ను కవితామయం చేసి చిత్రీకరించారు. విశ్వం కుగ్రామమైనందుకుక్షణం గర్వపడదాం
విశ్వం విఫణి వీధిగా మారిందని....
ప్రేమించే రోజులాగే మనిషిగా జీవించటానికి ఒక రోజుంటే బాగుంటుదేమో. మత్తడి – వైరస్

జూకంటి జగన్నాథం, సంధికాలం. కవితా ఓ కవితా, సం. పాపినేని శివశంకర్.

సంధికాలంలోసమస్త విలువలు నశిస్తాయని ప్రపంచీకరణ నేపథ్యంలో పురుషుడు ఒక వస్తువు

పెండ్లాం ఒక చెక్ బుక్
పిల్లలు ఒక వ్యాపారపు చేను
డబ్బుతో సుఖాన్ని ఖరీదు చేస్తావు.

పెట్టుబడిదారీ సమాజం వలన మానవ సంబంధాలు పతనమవుతాయని భవిష్యత్తులో విప్లవోద్యమాల ఉప్పెనలుగా లేస్తాయని సూచించారు.

శ్రీశ్రీ మరో ప్రస్థానం ఆర్థిక అసమానతలకు తల్లడిల్లి ఆర్థిక సమానత్వం రావాలనే లక్ష్యంతో సాగింది విప్లవోద్యమం.

మార్పు వచ్చి తీరుతుంది ఎందుకంటే
కాలం పరిణామశీలం
దాన్ని మన కనుకూలంగా మలచుకోవడమే ప్రధానం.